ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 25-09-2026 పేజీలు : 16



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - కలెక్టర్ ఖుష్బూ గుప్తా



8 పేజీలో...

## గణేష్ నిమజ్జన శోభయాత్రకు పటిష్ట బందోబస్తు

### డీఎస్పీ నల్లపు లింగయ్య

మక్తల్ సెప్టెంబర్ 24 విజన్ ఆంధ్ర మక్తల్‌లో గణేష్ శోభయాత్ర, నిమజ్జనం సందర్భంగా 170 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విధులు నిర్వహించాలని సూచించారు.

శోభయాత్ర సీసీ కెమెరాల నిఘా, వీడియో రికార్డింగ్ మధ్య కొనసాగుతుందని తెలిపారు. పోలీస్ పికెట్లు, బైక్, ఫుట్ పెట్రోలింగ్, రూఫ్‌టాప్ సెంట్రీలు, మినీ ట్యాంక్ బండ్ వద్ద బందోబస్తు, కాలనీల్లో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు సంయమనంతో విధులు నిర్వహించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో సీఐ లు రామ్ లాల్, ఎస్ఐలు రాజు, అశోక్ బాబు, రేవతి,నవీద్, రమేష్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



హైదరాబాద్: కొత్వాల్ గూడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కుమార్తె అంజలి-రఘు నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు.

కాబోయే వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## జంగరాయి గ్రామంలో ఘోర విషాదం

### స్కూల్ బస్ చక్రాల కింద చిన్నారి యూకేజీ విద్యార్థి మృతి

చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర)24: మండలం జంగరాయి గ్రామంలో విషాదం ఘటన చోటు చేసుకుంది స్కూల్ బస్ దిగిన అనంతరం రోడ్ దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బస్ డీ కొని చక్రాల కింద పడటం తో యూకేజీ విద్యార్థి ని బొమ్మరబోయిన కీర్తన (7) మృతి చెందింది.

10 పేజీలో...

## హరితవనం కాలనీలో రూ.50 లక్షలతో రోడ్డు అభివృద్ధి!

- సీ.ఎం.సీ. నిధులతో చేపట్టిన పనులకు శ్రీకారం
- ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యం
- అభివృద్ధి పనులతో కాలనీవాసుల్లో హర్షం

2 పేజీలో...

## సుల్తాన్‌పూర్‌లో 49 ఏళ్లుగా ఒకే గణనాథుని ప్రతిష్ఠ



- కులమతాలకు అతీతంగా ఐక్యతకు ప్రతీకగా వినాయక ఉత్సవాలు
- అంగరంగ వైభవంగా గణనాథుని ఊరేగింపు..
- ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్తులు

చౌటకూర్, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో గత 49 సంవత్సరాలుగా ఒకే గణనాథుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆనవాయితీగా కొనసాగుతోంది. కులమతాలకు ఎలాంటి భేదాలు లేకుండా గ్రామంలోని ప్రజలంతా ఒక్కటై గణనాథుడిని పూజించడం సుల్తాన్‌పూర్ గ్రామ ప్రత్యేకతగా నిలుస్తోంది.ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా గ్రామంలో ఒకే గణపతిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామని గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 49 సంవత్సరాలుగా ఈ సంప్రదాయం నిరంతరంగా కొనసాగుతోందని, గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహించడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ ఏడాది కూడా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గణనాథుని ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో పాటు ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. యువకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తిగీతాలు, డప్పుల మోత, నృత్యాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. లడ్డూ వేలంలో ఉత్సాహం

2 పేజీలో...

## నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా సూదుల గౌతమ్



4 పేజీలో...



# లింగాపూర్ లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

లింగాపూర్ సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగింది.గ్రామంలో గురువారం భక్తి శ్రదలతో నైవైద్యాల పూజాలు చేసి45ప్రసాదలతోమహిళలు యువతిలు పూజాలు నిర్వహించి రక రకాల ప్రసాదాలుతో పాటు అన్న అన్నదానం కార్యక్రమం చేపటరు అన్నదానం కార్యక్రమం లో మండలంలో ని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్ని అన్న దాన ప్రసాదం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయక్ రాథోడ్ కిరణ్,డావ్ కారోబారి లేరియా గేరియా మాన్ కరీ రాథోడ్ కవిందర్,జగదంబ యూత్ సహారా యూత్ హనుమాన్ యూత్,అంబేద్కర్ యూత్, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ ఐ కేర్‌లో సమగ్ర పరీక్షలు తప్పనిసరి

## -- చెరుకు రాజ్యం, బీఎస్పీ జిల్లా సెక్రటరీ, నిర్మల్




నిర్మల్ : సెప్టెంబర్ 24 : విజన్ ఆంధ్ర : ప్రైమరీ ఐ కేర్ సేవలను కేవలం కంటి పవర్ పరీక్ష, అద్దాల పంపిణీకే పరిమితం చేయకూడదని బహుజన్ సమాజ్ పార్టీ నిర్మల్ జిల్లా సెక్రటరీ చెరుకు రాజ్యం అన్నారు. కేంద్రాల్లో స్లిట్ ల్యాంప్, ఆటో రిఫ్రాక్టోమీటర్, బీపీ యంత్రం, గ్లూకోమీటర్ వంటి ప్రాథమిక పరికరాలు అందుబాటులో ఉండాలని కోరారు. తలనొప్పి వంటి సమస్యలతో వచ్చే రోగులకు అవసరమైన ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అనుమానాస్పద కేసులను ఆప్తాల్మాలజిస్ట్ లేదా సంబంధిత వైద్య నిపుణులకు రిఫర్ చేయాలని సూచించారు. ప్రైమరీ ఐ కేర్ అంటే కేవలం అద్దాలు ఇవ్వడం కాదు.. ముందస్తు గుర్తింపు, పరీక్షలు, రిఫరల్, దృష్టి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి అని తెలిపారు.

# సుల్తాన్‌పూర్‌లో 49 ఏళ్లుగా ఒకే గణనాథుని ప్రతిష్ఠ

వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలంపాటను కూడా ఉత్సాహంగా నిర్వహించారు. లడ్డూను నారాల రమేష్ రూ.35 వేలకు దక్కించుకున్నారు. మరో లడ్డూ రూ.10 వేలకు వేలం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఉత్సాహంగా వేలంపాటలో పాల్గొని గణనాథుడిపై తమ భక్తిని చాటుకున్నారు.

అనంతరం గణనాథుని ఊరేగింపు కార్యక్రమం కన్నులపండువగా సాగింది. యువతతో పాటు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఎలాంటి కులమత భేదాలు లేకుండా గ్రామ ప్రజలంతా కలిసిమెలిసి ఉత్సవాల్లో పాల్గొనడం సుల్తాన్‌పూర్ గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. 49 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు కూడా కొనసాగించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# హరితవనం కాలనీలో రూ.50 లక్షలతో రోడ్డు అభివృద్ధి!

- సీ.ఎం.సీ. నిధులతో చేపట్టిన పనులకు శ్రీకారం
- ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యం
- అభివృద్ధి పనులతో కాలనీవాసుల్లో హర్షం



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర): హరితవనం కాలనీలో రహదారి అభివృద్ధికి అడుగులు పడ్డాయి. సీ.ఎం.సీ. నిధుల ద్వారా మంజూరైన రూ.50 లక్షలతో హరితవనం కమాన్, కేఆర్‌సీఆర్ ఆర్కేడ్ పరిసరాల్లో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మెరుగైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీవాసుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. హరితవనం కాలనీలో రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రహదారి అభివృద్ధి పూర్తయితే రాకపోకలకు సౌలభ్యం కలగడంతో పాటు కాలనీలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, మైనారిటీ నాయకుడు సయ్యద్ షఫీ, కాలనీ సభ్యులు సందీప్ వర్మ, సురేష్ నాయుడు, శివకృష్ణ, విక్రమ్ రెడ్డి, నవరాజు, నాగరాజు, కోటయ్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోశెట్టి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం




బెల్లంపల్లి, సెప్టెంబరు 24 విజన్ ఆంధ్ర :ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పోతుగంటి పోశెట్టి 45వ వర్ధంతి సందర్భంగా ఆయన నివాళి గీతాన్ని గురువారం బెల్లంపల్లి సీపీఐ పట్టణ కార్యాలయంలో ఆవిష్కరించారు. పోశెట్టి కుమారుడు పోతుగంటి అశోక్ గీతాన్ని ఆవిష్కరించగా, తొలుత పోశెట్టి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లిలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేయడంలో పోశెట్టి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్టీని బెల్లంపల్లికి తీసుకురావడంతో పాటు నాయకులు, కార్యకర్తలను తీర్చిదిద్ది పార్టీని బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో బెల్లంపల్లిలో సీపీఐ బలమైన ప్రజా ఉద్యమంగా ఎదిగిందన్నారు.

ప్రజా ప్రతినిధిగా కూడా పోశెట్టి విశేష సేవలందించారని నాయకులు గుర్తుచేశారు. ఆసిఫాబాద్ సమితికి మూడుసార్లు ఉపాధ్యక్షుడిగా, ఒకసారి అధ్యక్షుడిగా, చాకేపల్లి గ్రామానికి వరుసగా నాలుగుసార్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.

పోశెట్టి పోరాట జీవితం, ప్రజాసేవ, కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన చేసిన కృషిని భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో నివాళి గీతాన్ని రూపొందించినట్లు గీత రచయిత, పోశెట్టి మనవడు పోతుగంటి భరత్ రుషి తెలిపారు. పోరాట యోధుడిగా పోశెట్టి ప్రదర్శించిన స్ఫూర్తి, ప్రజా నాయకుడిగా అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యుడు గుండా చంద్రమాణిక్యం, బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు అక్కేపల్లి బాపు, ఎస్సీడబ్ల్యూ అసిస్టెంట్ సెక్రటరీ దాసరి తిరుపతిగౌడ్, ప్రజా నాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు బొంకురి రామచందర్, నాయకులు స్వామిదాస్, ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకొనేది లేదు


## - దళిత సంఘం నాయకులు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు, సుధమల్ల అశోక్ తేజ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు దళిత సంఘం నాయకులు తెలిపారు.గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 2020 లో మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సురిమిల్ల వేణుకు 2023లో మున్సిపల్ చైర్మన్ పదవి దక్కేలా సహకరించారని దళిత సంఘం నాయకులు పేర్కొన్నారు. ఒక సాధారణ కార్యకర్తగా ఉన్న సమయంలో రాజకీయంగా ప్రోత్సహించి పదవి దక్కేలా చేసిన వ్యక్తిపైనే ప్రస్తుతం విమర్శలు చేయడం సరికాదని సూచించారు.వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి, రాజకీయ భేదాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరచాలని దళిత సంఘం నాయకులు హెచ్చరించారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై భవిష్యత్తులో ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని వారన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసవత్త రంగా సాగిన మండల సమావేశం

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) సెప్టెంబర్ 24:- నిజామాబాదు జిల్లా బాల్కొండ మండల ప్రజా పరిషద్ సమావేశం గురువారం రోజు ఏం. డి. ఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు గురించి బాల్కొండ మండల సర్పంచులు అంశాన్ని ప్రస్థావిస్తూ బాల్కొండలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారి కి మండల సర్పంచు లు విజ్ఞప్తి చేయాగ స్థానిక మండల విద్యాధికారిణి కృష్ణ వేణి ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు గురించి జీ.వో ను జారీ చేశారని ఈ జివో ప్రకారంగా రాష్ట్రం లోని అన్ని నియోజక కేంద్రాల్లో అన్ని రవాణా సౌకర్యాలు ఉన్న చోటనే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారని, ఇందులో భాగంగా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని సర్పంచులు కోరారు. ఈ విషయంలో గతంలో ఉన్నత అధికారులకు విన్నవించామని బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ తెలిపారు. స్కూల్ ఏర్పాటు గురించి ఆర్మూర్ సబ్ కలెక్టర్ గారిని బాల్కొండ లో ఉన్న జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాల గదులను, ల్యాబ్ లను, ఓపెన్ గ్రౌండు స్కూల్ ప్రక్కనే ఉన్న ప్రభుత్వ భూములను చూడాలని విజ్ఞప్తి చేసారు. కావున బాల్కొండలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయించాలని మండల సర్పంచుల సంగం అధ్యక్షులు జి. మోహన్ రెడ్డి అధికారుల్ని కోరారు. ఈ రోజు సమావేశంలో బాల్కొండ తహసీదారు శ్రీనివాస్ మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి ఎంపీవో గంగ మోహన్ రాధావినాయక్, మండల విధ్యాధికారిణి కృష్ణవేణి, మిషన్ భగీరథ వెంకటేశం, ఏపీవో ఇందిరా ఏ.ఈ.ఎన్ రాజు విద్యుత్ ఏ.ఈ ఎస్.కిషన్ తదితర అధికారులు నివేదికను చదివి వినిపించారు.




# ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో ఆంగ్ల విభాగం హెడ్‌గా జూల సత్యనారాయణ

జన్నారం, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర): ఆర్ట్స్ ఢ సైన్స్ కళాశాలలో ఆంగ్ల విభాగానికి హెడ్ గా జూల సత్యనారాయణను నియమించారు. ఉన్నత చ దువులకు కోసం వరంగల్లులో వెలసిన ప్రసిద్ధ ఆ ర్ట్స్ ఢ సైన్స్ కళాశాల శతాబ్ది ఉత్సవాలు జరుపు కుంటున్న సందర్భంగా ఆ కళాశాలలో ఆంగ్ల విభా గానికి హెడ్ గా జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పరిధికి చెందిన అక్కపెల్లిగూడ వాసి అయి న అసి స్టెంట్ ప్రొ ఫెసర్ అయిన జూల సత్యనారా యణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా క ళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పివీ నర సింహరావ్, ప్రొఫె సర్ జయశంకర్ లాంటి ఎంతో మహోన్నత వ్యక్తు లు చదువుకున్న ఈ చారిత్రక క ళాశాలలో ఆంగ్ల విభాగానికి తనను హెడ్ గా నియమించినందుకు ఎంతో గర్వాంగ ఉందని అన్నారు. తనకు అవకా శం కల్పించిన వీసి , రిజిస్ట్రార్ అదేవిధంగా ప్రిన్సి పాల్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హెడ్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కళాశాలలోని పలువురు అధ్యాపకులు అభినందనలు తెలిపా రు.

# యూపీఐపై వ్యాపారి రుసుము విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

బెల్లంపల్లి సెప్టెంబర్ 24 విజన్ ఆంధ్ర : యూపీఐ లావాదేవీలపై వ్యాపారి రుసుము విధించే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ తాండూర్ మండల కార్యదర్శి కొండు సాయికుమార్ డిమాండ్ చేశారు.

యూపీఐ దేశంలోని సామాన్య ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, చిన్న వ్యాపారుల రోజువారీ చెల్లింపుల్లో కీలకంగా మారిందన్నారు. యూపీఐని డిజిటల్ ప్రజా మౌలిక వసతిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం యూపీఐ వినియోగం భారీ స్థాయిలో ఉంది. ఆగస్టు 2026లో దేశవ్యాప్తంగా 24,508.96 మిలియన్ యూపీఐ లావాదేవీలు జరిగాయని ఎన్‌పీసీఐ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

ఎన్, పి, సి, ఐ

కొత్త రుసుము విధానం వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న యువతపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం స్పష్టమైన హామీ, పారదర్శకత కల్పించాలని కోరారు. వ్యాపారులపై విధించే రుసుమును వినియోగదారులపై అదనపు భారంగా మోపకుండా కఠిన పర్యవేక్షణ ఉండాలని అన్నారు.



చిన్న దుకాణదారులు, వీధి వ్యాపారులు, యువత, విద్యార్థులపై ఎలాంటి పరోక్ష భారం పడకుండా చర్యలు తీసుకోవాలని, రుసుముల విధానం, వాటి వంపిణీ, భవిష్యత్తులో చేయబోయే మార్పులపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని సాయికుమార్ డిమాండ్ చేశారు.

"ప్రజల డిజిటల్ చెల్లింపులు ప్రజల ప్రయోజనాల కోసమే ఉండాలి.. రుసుముల భారానికి వేదిక కాకూడదు" అని పేర్కొంటూ, పారదర్శకమైన డిజిటల్ చెల్లింపు వ్యవస్థ కోసం ప్రజా చర్చను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# కోయిలకొండలో ఘనంగా గణపతి నిమజ్జనం: రూ.40 వేలకు లడ్డూ వేలం

కోయిల్ కొండ: సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర ) :మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ వీధిలో వెలసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమం గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి లడ్డూ, పండ్ల వేలం పాటలు హోరాహోరీగా సాగాయి. ?ప్రసిద్ధ గణపతి లడ్డూను మంగలి వీరు రూ. 40,000 కు వేలంలో దక్కించుకోగా, స్వామివారి పండ్ల ప్రసాదాన్ని మంగలి శ్రీకాంత్ రూ. 8,000 కు సొంతం చేసుకున్నారు. అనంతరం భక్తుల జయజయధ్వానాలు, డప్పు వాయిద్యాల నడుమ వినాయక విగ్రహ నిమజ్జన శోభాయాత్రను వేడుకగా నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్యతో పాటు స్థానిక నాయకులు, ప్రముఖులు రామస్వామి, భారత్, శేఖర్, కృష్ణయ్య, శ్రీను, నగేష్, రాజీ, శివ, రఘు, హరి, గంగాధర్, జగదీశ్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొని స్వామివారికి వీడ్కోలు పలికారు.



# బీమాతో కుటుంబానికి భరోసా



ముధోల్:24సెప్టెంబర్:విజన్ ఆంధ్ర. బీమాతో కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందని పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం అన్నారు. మండలంలోని ముద్గల్ గ్రామానికి చెందిన రైతు మహిపాల్ ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గతంలో పిఏసిఎస్ కార్యాలయంలో భీమా ను చేసుకున్నాడు. దీంతో గురువారం నామినైన భార్య అక్షయ కు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పంట రుణాలలో పీఏసీఎస్ కార్యాలయంలో ఎన్ఐసి బీమా కింద రూ.803 గతంలో చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో కుటుంబీకులకు చెక్కులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. బీమా తప్పనిసరిగా చేసుకున్నట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి రైతు బీమాను తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ పటేల్, మహేష్, సీఈఓ భూమయ్య , భూషణ్ తోపాటు తదితరులు ఉన్నారు.

# జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు బెల్లంపల్లి విద్యార్థి

బెల్లంపల్లి సెప్టెంబర్ 23 విజన్ ఆంధ్ర జాతీయ స్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సీఓఈ విద్యార్థి గజ్జల సుశాంత్ ఎంపికయ్యాడు. సీఓఈలో 9వ తరగతి చదువుతున్న సుశాంత్ ఇటీవల బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాల జిల్లా జట్టు తరఫున అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించడంలో కీలకపాత్ర పోషించడంతో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు.

ఈ నెల 25 నుంచి 27 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జాతీయ స్థాయి పోటీలు జరగనున్నాయి. సుశాంత్ ఎంపిక పట్ల సీఓఈ ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్, వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, జోనల్ ఆఫీసర్ శారద, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.





## రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీలకు రాఘవేంద్ర లిటిల్ హన్స్ విద్యార్థి ఎంపిక.

జన్నారం, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీలకు రాఘవేంద్ర లిటిల్ హన్స్ విద్యార్థి ఎంపికైయ్యాడు. జన్నారం మండ లకేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీ డియం హై స్కూల్లో పదవతరగతి చదువుతున్న బాదావత్ విశాల్ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లె టిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యారని గు రువారం రోజున పాఠశాల ప్రిన్సిపాల్ ఎదులాపురం శ్రీనివాస్, డీన్ హేమలత షిండేలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల నుండి విశాల్ రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటు ఆటల పోటీల్లో సైతం పాల్గొని గెలుపొందల ని కోరారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎం పికైన విద్యార్థిని సన్మానించారు. అదేవిధంగా రా ఘవేంద్ర గ్రూప్స్ చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, రాఘవేంద్ర విద్యాసంస్థల కరెస్పాండెంట్ ఎర్ర సంపత్ లు విశా ల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల పిఈటీ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యదర్శిగా సూదుల గౌతమ్

ముధోల్ :సెప్టెంబర్ 24:విజన్ ఆంధ్ర ,ముధోల్ : నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యదర్శిగా రువ్వి గ్రామ మాజీ సర్పంచ్ సూదుల గౌతమ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గౌతమ్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. నూతన బాధ్యతలో గౌతమ్ మరింతగా ప్రజలకు సేవలందించాలని వారు కోరారు.

# ఆంజనేయ నగర్ కాలనీ వేలంలో పలికిన గణేష్ లడ్డూ రూ.1.36 లక్షలు

బోడుప్పల్,సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఆంజనేయ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో పల్ల నరేందర్ మోహన్ గుప్తా రూ. 1.36 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. గణేష్ మండపం వద్ద జరిగిన వేలంపాటలో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, లడ్డూ వేలంపాటకు భక్తులు, కాలనీవాసుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కాలనీవాసులు సహకరించాలని కోరారు. ఈ

కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి,ఆంజనేయ నగర్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ,ఫణి కిషోర్ రెడ్డి,భాను



ప్రకాష్,శివప్రసాద్,రమేష్ చంద్ర,శ్రీనివాస్, ప్రశాంత్,సంతోష్,రాజ్ కుమార్,శ్రీకాంత్, గురువా రెడ్డి,నరసయ్య,రాము, వెంకటయ్య,వెంకట్ రెడ్డి,సుదీప్ రెడ్డి, నందకిషోర్,నరేష్,సతీష్,ఫణి కుమార్, కొండల్ రెడ్డి,దాస్ గౌడ్,హరినాథ్ రావు, రాఘవ రెడ్డి,విజేందర్,నరేందర్ గుప్తా, రాజు, రమేష్, వాసుదేవ్, ఉదయ్, బాలరాజు, గజేంద్రమోహన్, లింగేశ్వర రావు, నవీన్ కుమార్, పృథ్వీరాజ్, ప్రదీప్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ నూతన కమిటీని ప్రకటించిన పిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర చైర్మన్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24,(విజన్ ఆంధ్ర ): గత కొన్నిరోజుల క్రితం ప్రకటించిన జిల్లా ఎస్సి సెల్ కమిటీని రద్దు చేస్తూ,తాజాగా నూతన కమిటీని ఎన్నుకున్నారని, మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సిఫార్సు మేరకు జిల్లా అధ్యక్షులు మినహా మిగతా కమిటీని పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్పర్సన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రకటించారు.

జిల్లా ఉపాధ్యక్షులు కొంగల నవీన్, కుంటాల శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శులు అడ్లూరి తిరుపతి,చిలుక మల్లేష్ ,మహంతి రంజిత్, జిల్లా కార్యదర్శులు బత్తుల వెంకటస్వామి, ఆర్నకొండ నరేష్ , గజ్జెల్లి దయాకర్, శాతరాజు రమేష్, చిప్పకుర్తి లచ్చయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శులు లంకా భార్గవ్, ఆవునూరి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి మడిపెల్లి స్వామి, సోషల్ మీడియా ఇంఛార్జి సిర్రా దివాకర్ మరియు దండేపల్లి మండల అధ్యక్షులు ఆరేపల్లి రమేష్, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు లింగంపల్లి వెంకటేశం, లక్షెట్టీపేట్ టౌన్ అధ్యక్షులు గుత్తికొండ శ్రీధర్, మంచిర్యాల అధ్యక్షులు పత్తి తిరుపతి, హాజీపూర్ మండల అధ్యక్షులు, జాడి విజయ్, నస్పూర్ అధ్యక్షులు పండుగ శ్రీనివాస్ లను నియమించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నూతన ఎస్సీ సెల్ కమిటీ సభ్యులందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఛలో కేటీపీపీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు...

భూపాలపల్లి సెప్టెంబర్ 25,రేగొండ(విజన్ ఆంధ్ర) విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించడంతో పాటు ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో కేటీపీపీ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన రేగొండ, కొత్తపల్లి గోరి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

పలువురు నాయకులను ఉదయమేఇళ్ల వద్దే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు, విద్యుత్ ఉత్పత్తి పరిస్థితిని పరిశీలించేందుకు శాంతియుతంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను నిరోధించడమేనని పేర్కొన్నారు.

ప్రజల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? విద్యుత్ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయకుండా అడ్డుకోవడం ఎందుకు అని ప్రశ్నించారు.

విద్యుత్ సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని



కొనసాగిస్తుందని, ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని నాయకులు స్పష్టం చేశారు. అరెస్టు అయిన వారిలో రేగొండ గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు అంకం రాజేందర్ హమీద్ నాయకులు అశోక రెడ్డి పత్తి బుచ్చిరెడ్డి కోరుకొత్తపల్లి మండల అధ్యక్షుడు ఎం ఏ హమీద్ తదితరులు పాల్గొన్నారు.




## కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి రెండు లక్షల నగదు పురస్కారం

జన్నారం, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర) : కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని లసెట్టి స్వేత గవర్నర్ చేతుల మీదుగా రెండు లక్షల నగదు పురస్కారం అందుకుంది. జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రేండ్లగూడ గ్రామానికి చెందిన లసెట్టి స్వేత గత సంవత్సర పదవ తరగతి ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సం దర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చేపట్టిన 2.20 చదువుకో తెలంగాణ కార్యక్రమంలో భాగం గా గురువారం రోజున రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ఆమె రెండు లక్షల నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ప్రస్తుతం స్వేత మ హబూబ్ నగర్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ట్రిబుల్ ఐటీలో మొదటి సం వత్సరం చదువుతుంది. విద్యార్థినికి ఇంత గొప్ప అరుదైన అవకాశం రావడం పట్ల జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి పి చం ద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా రాజన్న, మండల విద్యాధికారి బి రాజేందర్, కిష్టా పూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, పాఠశాల ఏ ఏపిసి చైర్మన్ శ్రీమతి మంగ, ఉపాధ్యాయ బృందం స్వేతను అభినందించారు

## ఆల్ ఇండియా 2966వ ర్యాంక్ సాధించిన డాక్టర్ శ్రీరామోజు అభిరామ్



మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర ) : తొర్రూరు పట్టణానికి చెందిన "సాయి స్టీల్" యజమానులు శ్రీ శ్రీరామోజు శ్రీనివాస్, మాధవి దంపతుల కుమారుడైన డాక్టర్ శ్రీరామోజు అభిరామ్ నీటు-పీజీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 2966వ ర్యాంక్ (ర్యాంక్=) సాధించి ప్రతిభ చాటారు.

విశ్వకర్మ కుటుంబానికి చెందిన డాక్టర్ అభిరామ్ వైద్య విద్యలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఈ ఘనత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కష్టపడి చదివి ఆల్ ఇండియా స్థాయిలో మంచి ర్యాంక్ సాధించిన డాక్టర్ శ్రీరామోజు అభిరామ్‌ను పలువురు అభినందించారు. భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## గిరిజన గురుకులంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో దరఖాస్తుల ఆహ్వానం

నారాయణఖేడ్ సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర) :నారాయణఖేడ్ మండలం జూకల్ శివారు లోగల తెలంగాణ గిరిజన గురుకుల కళాశాల నారాయణఖేడ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశాల కొరకు దరఖాస్తు లను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. యం పి సి గ్రూప్ లో 22, బై పి సి గ్రూప్ లో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ అవకాశం ఎస్టీ విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందన్నారు ఆసక్తి గల విద్యార్థులు ఫోన్ నెంబర్ 8333935393 ,9948787987 లకు సంప్రదించాలని ఆయన కోరారు.

# బొగ్గు సరఫరాలో నిర్లక్ష్యంతో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి సెప్టెంబర్ 24 విజన్ ఆంధ్ర: బొగ్గు సరఫరాలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం కలుగుతోందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు రెండు పంటలకు సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో గురువారం జైపూర్ ఎస్టీపీపీ వద్ద నిర్వహించిన ధర్నాలో చిన్నయ్య మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 1,200 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం బొగ్గు సరఫరాలో జాప్యం కారణంగా విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని ఆరోపించారు.

సాగు సమయంలో రైతులకు విద్యుత్ కొరత లేకుండా చూడాలని, పంటలు ఎండిపోకుండా తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యల పరిష్కారంలో జాప్యం



చేయకుండా స్పష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# దళిత బిడ్డకు అండగా తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర ) : NEETలో ప్రతిభ చాటి.. పేదింటి విద్యా కుసుమంగా మెరిసిన ధర్మారపు మేఘనకు అండగా నిలిచిన తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్

లిపాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మండలం, చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు వెంకన్న-క్రి.శే. కల్యాణి దంపతుల కుమార్తె ధర్మారపు మేఘన నిరుపేద కుటుంబం నుంచి కష్టపడి చదివి నీటులో ప్రతిభ కనబరిచి నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో వీడీదీ సీటు సాధించడం గ్రామానికి, తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ వైద్య విద్యలో అడుగుపెడుతున్న మేఘనకు తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అండగా నిలిచారు. మేఘన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మంగళంపల్లి శ్రీనివాస్, ఆమె వైద్య విద్యకు అయ్యే ఖర్చుకు తన వంతు ఆర్థిక సహకారం అందజేశారు.

లిపేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని ఉన్నత విద్యను కొనసాగించేందుకు చేయూతనందించడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మారపు మేఘనను శాలువా తో ఘనంగా సన్మానించి, ఆమె భవిష్యత్తులో గొప్ప వైద్యురాలిగా ఎదగాలని ఆకాంక్షించారు.

పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదు.. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి అండగా నిలవాలనే సేవాభావంతో తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ముందుకు రావడం అభినందనీయం. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన బిడ్డకు వైద్య విద్యలో ఉన్నత



స్థాయికి ఎదగడానికి భరోసా ఇవ్వడం ద్వారా "చదువుకు చేయూత.. పేద విద్యార్థులకు భరోసా" అనే మంచి సందేశాన్ని అందించారు.లి మేఘన తన చదువులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో ఎంతోమందికి వైద్య సేవలు అందించే గొప్ప డాక్టర్‌గా ఎదగాలని కోరుతూ ధర్మారపు మేఘనకు హృదయపూర్వక అభినందనలు..

ఆమె విద్యకు అండగా నిలిచిన మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ గారికి ప్రత్యేక అభినందనలు

# సెప్టెంబర్ 27న చలో యాదగిరిగుట్ట:

## ఉద్యమకారుల ఫోరం పిలుపు. రేగొండ మండల కేంద్రంలో గోడ పత్రిక విడుదల

భూపాలపల్లి జిల్లా రేగొండ సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర):సెప్టెంబర్ 27న చలో యాదగిరిగుట్ట సభకు రేగొండ మండలం నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులు తరలిరావాలనీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రం లో ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చలో యాదగిరి గుట్ట 27/09/2026 ఆదివారం రోజున గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల జిల్లా నాయకులు పున్నం రవి మాట్లాడుతూ,

ఈ నెల 27 యాదగిరి గుట్ట లో జరిగే సమావేశానికి జిల్లా నుండి ఉద్యమకారులు (యువత విద్యార్థులు మహిళలు కళాకారులు కార్మిక కర్షకులు) తరలి రావాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నిక ల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమ కారుల న్యాయమైన డిమాండ్ లు నెరవేర్చాలని కోరారు.తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు చేశామని గత ప్రభుత్వం ఉ



ద్యమ కారులను పట్టించుకోలేదని ప్రస్తుత ముఖ్యమంత్రి ఉద్యమకారుల డిమాండ్ల పై స్పందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టేం శంకర్, ఐలి శ్రీధర్ గౌడ్, మైస బిక్షపతి,దాసరి తిరుపతి రెడ్డి,మడికంటి ప్రభాకర్,అశోక్ రెడ్డి,జూపాక శ్రీనివాస్,పసుల అశోక్,సంపత్,రామ్చం దర్,సదయ్య,రాసమల్ల వెంకట్,ముదురు కొల్ల సుధాకర్, తూర్పటి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు..

# ఆదిలాబాద్ రిమ్స్ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే..
## చిన్నారుల ఆరోగ్య పరిస్థితి పరిశీలన

ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న దురదృష్టకర ఘటనలో ప్రభావితమైన నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్‌లోని భూకాపూర్ సురక్ష ఆసుపత్రిని గురువారం సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ఆయన, పిల్లలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులను కోరారు.

అత్యవసర పరిస్థితుల్లో చిన్నారులకు మరింత మెరుగైన వైద్యం అవసరమైతే, ఆలస్యం చేయకుండా హైదరాబాద్ లేదా ఇతర ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆయన కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన మందులు మరియు వైద్య సదుపాయాలు నిరంతరం అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత



కుటుంబాలకు ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



# హరి హరి నగర్ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రులు

తొర్రూర్ డివిజన్, మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర): తొర్రూర్ మండలంలోని హరి హరి నగర్ కాలనీలో కాలనీ వాసులు గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తూ గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

అనంతరం గణపయ్యను కాలనీ వాసులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు, యువత, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపయ్యకు వీడ్కోలు పలికారు.

గణపతి నవరాత్రుల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కమిటీ సభ్యులు తూర్పటి మోహిత్, చిల్లా వెంకటేష్, సిరిగిరి సునీల్, తూర్పటి కోటేష్, అల్లం సంపత్, కిషన్ యాదవ్,ఇనుకొండ సతీష్,సిరిగిరి లక్ష్మన్, మాశెట్టి అశోక్, పత్తి పవన్,మహేందర్,రెబెల్లి సాంబ,త్రినాధ్,ప్రతి ఒక్కరికీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# అబ్దుల్లాపూర్ మోక్ష కర్ర గణపతికి ఘన వీడ్కోలు

లోకేశ్వరం : సెప్టెంబర్ 24: విజన్ ఆంధ్ర : అబ్దుల్లాపూర్‌లో కొలువుదీరిన మోక్ష కర్ర గణపతికి భక్తిశ్రద్ధలతో ఘన వీడ్కోలు పలికారు. గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు నినాదాలు చేస్తూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు.భక్తుల సందడి, యువత ఉత్సాహంతో శోభాయాత్ర వైభవంగా సాగింది. అనంతరం మోక్ష కర్ర గణపతిని నిమజ్జనం చేసి స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు.నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సర్పంచ్ జయలలిత భోజరం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు భోజనం వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తుల సమక్షంలో మోక్ష కర్ర గణపతిని నిమజ్జనం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.



# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం-327(ఐ ఎన్, టి.యు సి,అనుబంధం) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఎంపిక

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర ) తొర్రూరు (టీజీ 24)సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాలా శ్రీధర్ కంపెనీ అధ్యక్షులు పి.మహేందర్ రెడ్డి వీరి ఆశీస్సులతో అలాగే కంపెనీ ఉపాధ్యక్షులు కే. వీరసోములు, జిల్లా అధ్యక్షులు సలుగు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాము వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ పాషా మరియు డివిజన్ అధ్యక్షులు కేశబోయిన బోజాలు సమక్షంలో తొర్రూర్ డివిజన్ యూనియన్ ఆఫీసులో పసుపులేటి మధు ను తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి సమావేశంలో డివిజన్ బాడీ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు . పసుపులేటి మధు మాట్లాడుతూ ,విద్యుత్ కార్మికుల సమస్యలపై అన్ని యూనియన్ లను కలుపుకొని జెఏసి గా ఏర్పడి విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం శ్రీధర్ శ్రమిస్తున్నారు అని,మా ఆర్టీజన్ కార్మికులకు సర్వీస్ రూల్స్ వర్తించేలా కృషి



చేస్తున్నారు వారి ఆదేశాలను శిరసా వహిస్తాను అని,నన్ను నమ్మి ఈ అవకాశాన్ని కల్పించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పదవికి న్యాయం చేస్తానని సమావేశంలో తెలిపారు.

# ఈ నెల 25న ఆదిలాబాద్ లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటన

ఆదిలాబాద్, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఘటనతో పాటు ఎయిర్‌పోర్టు భూనిర్వాసితుల సమస్యలను పరిశీలించేందుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ జిల్లాలో పర్యటించనున్నారని పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఈ పర్యటన వివరాలను వెల్లడించారు. ఈనెల 25న ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిని జాన్ వెస్లీతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ సందర్శించనున్నారు. ఎస్.ఎన్.సీ.యూ యూనిట్‌లో ఏసీ పేలి ఐదుగురు చిన్నారులు మృతి చెందిన ఘటన తీరును వారు పరిశీలించనున్నారు. రిమ్స్ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.25 లక్షల చొప్పున మొత్తం రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు అనుకుంట గ్రామంలో ఎయిర్‌పోర్టు భూనిర్వాసితులతో ఆయన సమావేశం కానున్నారు. ఎయిర్‌పోర్టు పేరుతో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని,




వారికి పూర్తి మద్దతుగా నిలవనున్నారు. ఈ పర్యటన కార్యక్రమాలను పార్టీ శ్రేణులు, ప్రజలు, భూనిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, జిల్లా కమిటీ సభ్యులు ఎన్. స్వామి, ఉయికే విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సేవ గణేష్ మండలి వినాయక నిమజ్జనం శోభ యాత్ర

నేరడిగొండ (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 24 : నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గరాం ఏర్పాటు చేసిన శ్రీ సేవా గణేష్ యూత్ మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉచ్చవాలు భక్తి ఆధ్యాత్మిక. సంస్కృతి సంప్రదాయంగా సందడి కొనసాగుతున్నాయి వినాయక నవ రాత్రి ఉచ్చవలను పూరస్కరించుకు యూత్ సభ్యులు 11వ రోజుల పట్టు బంజార సంప్రదాయం ఆట పాటలు డాన్స్ వివిధ కార్యక్రమలను నిర్వహించారు. ఉచ్చవం భక్తి శ్రదలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. లడ్డు వేలం పాటతో పాట్టు అన్నదానం మహా ప్రసాదాం నిర్వహించారు. డిజే సౌశీడ్ వద్దు ప్రజల ప్రాణాలు ముద్దు శ్రీ సేవా గణేష్ యూత్ మండలి ఆధ్వర్యంలో శాంతియుతం మధ్య లో గణేష్ శోభ యాత్ర నిర్వహించరూ ఈ కార్యక్రమం లో రాథోడ్ చత్రు నాయక్. బలిరామ్. మాయచంద్ జాదవ్. సుజాత జాదవ్ ఉప సర్పంచ్. మాజీ సర్పంచ్ విలాస్ రావు పవార్. రాథోడ్ ఉత్తమ్ లక్ష్మిన్ పవార్. రూప్ చంద్ జాదవ్. చావాన్ సందీప్. వసత్ రావు రాథోడ్. కేతావత్ ధరసింగ్. పవార్ సోమేశ్. ఆడే రోహిదాష్. కేతావత్ రవికాంత్. రాథోడ్ కరణ్ సింగ్ వార్డ్ సభ్యులు



ఆడే భువనేశ్వరి. శ్రీ సేవా గణేష్ యూత్ సభ్యులు శివచరణ్. వికాస్. సునీల్. రమేష్. శేష్ రావు. శ్రీరామ్ పవార్. సచిన్ పవార్. రాథోడ్ ప్రబాస్. శ్రీకాంత్. అనిల్. వినోద్. వినాయక్. గ్రామా పంచాయతీ కమటీ నారాయణ రాథోడ్. మోతి గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# డీసీసీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్

### లిమంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం - మున్నూరు కిషన్.

మెదక్ /రేగోడు సెప్టెంబర్ 24(విజన్ ఆంధ్ర ): సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డిని పీసీసీ సభ్యుడు, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మున్నూరు కిషన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కిషన్ ఆకాంక్షించారు. మండల, గ్రామస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డికి కిషన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిమ్స్ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 24, (విజన్ ఆంధ్ర) : ఇంద్రవెల్లి మండలం గిన్నెర గ్రామానికి చెందిన షేకు బాయి దినేష్ దంపతుల శిశువు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందడంపై ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం చెక్కు అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రిమ్స్ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పేర్కొన్నారు.



# అపోహాలు వద్దు.. ఆరోగ్యశ్రీ ముద్దు..!

భైంసా, సెప్టెంబర్ 24: విజన్ ఆంధ్ర: ఆరోగ్యశ్రీ పథకంపై అపోహలను నమ్మకుండా ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిడిఆర్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ కోరారు. ప్రమాదాల్లో గాయపడి ఎముకలు విరిగిన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స, నాణ్యమైన ఇంప్లాంట్లు, మందులు, భోజనం వంటి సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. చికిత్సకు సొంతంగా రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, ఆరోగ్యశ్రీ ద్వారా అందుతున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.



# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24,(విజన్ ఆంధ్ర ) : ఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1 లక్ష 80 వేల మంది రైతులకు సంబంధించి రైతు నమోదు, డిజిటల్ క్రాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, రైతు నమోదు ప్రక్రియను క్లస్టర్ల వారీగా చేపట్టాలని తెలిపారు. ఈ అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి , ఎలాంటి పొరపాట్లు లేకుండా రైతుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో



కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని, రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించి, కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగా కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలని ఆదేశం

### - విధుల్లో చేరని 81 మంది ఉపాధ్యాయులపై సమీక్ష: అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : కొత్తగా కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరని 81 మంది ఉపాధ్యాయులు వెంటనే తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ సూచించారు.

ఈ మేరకు గురువారం ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, విధుల్లో చేరని ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగా పోస్టింగ్ పొందిన స్థానాల్లో విధుల్లో చేరని ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే రిలీవ్ చేసి, వారు తమకు కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరేలా చూడాలని సూచించారు.

ఉపాధ్యాయుల రిలీవింగ్, జాయినింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, కొత్తగా కేటాయించిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు వెంటనే విధుల్లో చేరేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

### ఇంద్రప్రస్థ వెల్ఫేర్ బప్పా పరివార్ సమితి ఆధ్వర్యంలో

# ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవం

### రూ.1.80,500 లకు గణేశ్ లడ్డూ ప్రసాదం వేలం



హైదరాబాద్: సెప్టెంబర్ 24; నగరంలో గణేశ్ నిమజ్జనోత్సవాలు భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇంద్రప్రస్థ కాలనీ లో ఇంద్రప్రస్థ వెల్ఫేర్ బప్పా పరివార్ సమితి హిమాకాంత్ ప్రీతి దేవి రెడ్డి ఓం దేవి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు.

కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ లడ్డూ ప్రసాదాన్ని రూ. 1,80,500లకు నరసింహారావు తన కుమార్తె బిల్వ శ్రీ పేరుతో వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ..వినాయకుని లడ్డూను నా కూతురు బిల్వ శ్రీ పేరు మీద రూ. 1,80,500లకు దక్కించుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతోనే ఈ లడ్డూ నా చేతికి వచ్చిందని భావిస్తున్నాను. ఈ లడ్డూ ప్రసాదాన్ని మా కుటుంబానికి వినాయకుడి అనుగ్రహంగా స్వీకరిస్తున్నాను.

గణపతి బప్పా ఆశీస్సులతో మా కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాననీ తెలిపారు. ఈ

కార్యక్రమానికి బాగ్ అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిమజ్జనానికి ముందు కాలనీవాసులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది కాలనీవాసులు, భక్తుల సహకారంతో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, నృత్యాలతో శోభాయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. కాలనీవాసుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడిని నిమజ్జనం చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ౡఎజం), సామాజిక ఆరోగ్య కేంద్రాలు (జఎజం), సబ్‌సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పి. హెచ్.సి లు, సి. హెచ్.సిల వైద్యాధికారులు, జిల్లా టిబి, కుష్టు, ఎన్.సి.డి,ఎమ్ హెచ్ ఎన్ , ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పి. హెచ్.సిలు, సి. హెచ్.సి లు, సబ్‌సెంటర్లలో మందుల లభ్యత, సిబ్బంది నిర్వహణ, మండల స్థాయి ఆరోగ్య సిబ్బంది (మీౡూం), నర్సింగ్ సిబ్బంది విధుల కేటాయింపు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామకం, స్వీపర్లు, ఇతర కంటింజెన్సీ సిబ్బంది నియామకం వంటి అంశాలను సమీక్షించారు. పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

మందుల కొరతపై ప్రత్యేకంగా సమీక్షించిన కలెక్టర్, అవసరమైన మందులకు ముందుగానే ఇండెంట్‌లు సమర్పించాలని, సరఫరాలో జాప్యం జరిగితే వివరాలను నమోదు చేసి నివేదించాలని ఆదేశించారు. ప్రతి నెల 15, 30 తేదీల్లో మందుల ఇండెంట్‌లు, సరఫరా పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న మందుల వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ప్రత్యామ్నాయాలపై కూడా దృష్టి సారించాలని తెలిపారు.

పి. హెచ్.సిల్లో రోగుల రద్దీకి అనుగుణంగా సిబ్బంది విధులను పునర్వ్యవస్థీకరించాశీలని కలెక్టర్ సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రోగుల రద్దీని పరిశీలించి, అవసరానికి అనుగుణంగా సిబ్బంది షిఫ్టులను రూపొందించాలన్నారు. సిబ్బంది కొరత ఉన్నట్లు భావించిన చోట ముందుగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, నిజమైన కొరత ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

సబ్‌సెంటర్లలో మీౡూలు నిర్దేశిత రోజుల్లో విధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొదటి, మూడవ వారాల్లో గురువారాలను ప్రత్యేక సమీక్ష/ఫీల్డ్ కార్యక్రమాలకు కేటాయించి, మిగిలిన రోజుల్లో సబ్‌సెంటర్లలో సేవలు అందించేలా విధి నిర్వహణను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రతి పి. హెచ్.సి వైద్యాధికారి తన పరిధిలోని సబ్‌సెంటర్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో సబ్‌సెంటర్ల పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని సబ్‌సెంటర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన ఫాగింగ్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (చీజణ) స్క్రీనింగ్‌ను వేగవంతం చేయాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలకు గ్రామాల వారీగా, ఆశా వారీగా లక్ష్యాలను నిర్దేశించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు తదితర చీజణలను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన చికిత్స అందేలా చూడాలన్నారు. స్క్రీనింగ్‌లో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అదేవిధంగా ౚూఎ టీకా కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన బాలికలకు ౚూఎ టీకాపై అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. =దీూఖ ద్వారా చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని కూడా సమీక్షించారు.

హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎవీ×ూ)లో ఎదీ కేసుల నమోదు, చిన్నారుల టీకా కార్యక్రమం, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆరోగ్య స్క్రీనింగ్, వీఎచీ కార్యక్రమం కింద ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను కలెక్టర్ పీహెచ్‌సీ వారీగా సమీక్షించారు.

జిల్లాలో ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ, కుష్టు (లెప్రసీ), ఎదీ కేసుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

కంటి పరీక్షల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాల పురోగతి, సబ్‌సెంటర్ల నిర్మాణాలు, మరమ్మతుల పనుల పరిస్థితిపై కూడా సమీక్షించారు.

ఆరోగ్య కార్యక్రమాల అమలులో ప్రతి వైద్యాధికారి బాధ్యతతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా వైద్యాధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి, పి. హెచ్.సి లు, సి. హెచ్.సిల వైద్యాధికారులు, ప్రాజెక్టు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

 చిలిపిచేడ్  విజన్ ఆంధ్ర  సెప్టెంబర్24: మెదక్ జిల్లా, చిలిపిచేడ్ మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రోజు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ విశిష్ట సేవలు చేస్తున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి శాలువాలు, పూలమాలలు,ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు.

ఈకార్యక్రమానికి మండల విద్యాధికారి పి.విఠల్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్స్ రమేష్,ధన మూర్తి , ఉపాధ్యాయులు కృష్ణ, నాగరాజు, తారాసింగ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయులను అభినందించారు.




ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు విష్ణువర్ధన్,సుభాష్ , యాదగౌడ,శర్వాన్ , మహేష్,అజయ్, శ్రీనివాస్, హిందూరాణి, ఉషారాణి,ఉషాశ్రీ, భవాని,సుజాత, అశ్విని నవీన్ ,మదర్, అంజలి లతో పాటు మొత్తం మండల వ్యాప్తంగా 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యాధికారి విట్టల్ ఘనంగా సత్కరించారు. వీరితో పాటు మండలంలోని ఇతర ఉత్తమ ఉపాధ్యాయులను వారి విద్యా సేవలను గుర్తిస్తూ సన్మానించారు.

# వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు గ్రామ పంచాయతీ వారిగా రూపొందించాలి

మహబూబ్‌నగర్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు గ్రామ పంచాయతీ వారిగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఏర్పడే వర్షాభావం, నీటి కొరతను ముందుగానే అంచనా వేసి ఎదుర్కొనేలా ప్రణాళికలు రూపొందించాలని, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

వి.బి.జి. రామ్‌జీ పనుల కింద గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పనపై బాలానగర్, హన్వాడ, గండీడ్, మహబూబ్‌నగర్, మహమ్మదాబాద్, మిడ్జిల్, నవాబ్‌పేట్ మండలాల సర్పంచులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1 నుంచి 2027 జూన్ వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడే పనులను గుర్తించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభల్లో ప్రణాళికలను ప్రజల ముందుంచి ఆమోదం పొందిన అనంతరం పనులను అమలు చేయాలని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని నీటి భద్రతకు ప్రాధాన్యం వర్షపాతం అస్థిరత, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలపై పడే ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా చెక్‌డ్యామ్‌లు, ఫామ్ పాండ్లు, పర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ నిర్మాణాలు, రీచార్జ్ బోర్‌వెల్లు, సోక్‌పిట్లు వంటి పనులను అవసరమైన ప్రాంతాల్లో చేపట్టాలని తెలిపారు.

వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల రీచార్జ్, వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం పెంపు, పంటల వైవిధ్యీకరణ వంటి అంశాలను ప్రణాళికల్లో భాగం చేయాలని సూచించారు.

నాలుగు ప్రధాన రంగాలకు ప్రాధాన్యం

వి.బి.జి. రామ్‌జీ ప్రణాళికల్లో




నీటి సంరక్షణ, మౌలిక వసతుల కల్పన, జీవనోపాధి అభివృద్ధి, వర్షాభావ పరిస్థితుల నివారణ అనే నాలుగు ప్రధాన రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.

పాఠశాల భవనాలు, ప్రహరీ గోడలు, అంగన్‌వాడీ భవనాలు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు వంటి మౌలిక అవసరాలను గుర్తించి ప్రణాళికలో చేర్చాలని సూచించారు.

ఫామ్ పాండ్లను కేవలం నీటి నిల్వకు మాత్రమే కాకుండా, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా చేపల పెంపకం, పశుపోషణ వంటి జీవనోపాధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. వ్యవసాయంలో పంటల వైవిధ్యీకరణ, ఉద్యానవన పంటలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పశుపోషణకు అవసరమైన షెడ్లు, పశుగ్రాసం పెంపకం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

అధిక వర్షాల సమయంలో వరదలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కాలువలు, చెరువులు, కుంటలు, ఫీల్డ్ ఛానళ్ల అభివృద్ధికి అవసరమైన పనులను ముందుగానే గుర్తించాలని తెలిపారు.

గ్రామాల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు

ప్రతి గ్రామానికి ఒకే విధమైన ప్రణాళిక కాకుండా, ఆయా గ్రామాల భౌగోళిక పరిస్థితులు, నీటి లభ్యత, వ్యవసాయ అవసరాలు, వర్షాభావ ప్రభావం, ప్రజల సమస్యలకు అనుగుణంగా పనులను ఎంపిక చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

జి.పి.డి.పి., జిసాప్ తదితర ప్రణాళికల్లో ఇప్పటికే గుర్తించిన పనులతో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికను అనుసంధానం చేసి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రణాళిక రూపకల్పనకు ముందు బేస్‌లైన్ డేటా, సోషల్ మ్యాపింగ్, రిసోర్స్ మ్యాపింగ్ నిర్వహించాలని తెలిపారు.

గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ భవనాలు, చెరువులు, కుంటలు, కాలువలు, ఎత్తైన మరియు లోతట్టు ప్రాంతాలను మ్యాప్‌లో గుర్తించి, ఆయా ప్రాంతాలకు అవసరమైన మౌలిక వసతులు, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిర్వహణ పనులను గుర్తించాలని సూచించారు.

మూడేళ్ల దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలి

2027 జూన్ వరకు అవసరమైన పనులతో పాటు తదుపరి మూడు సంవత్సరాలకు సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళికను కూడా రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను ఈ నెల 30వ తేదీలోగా సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

ప్రణాళికలు కేవలం అధికారిక ప్రక్రియగా కాకుండా గ్రామాల వాస్తవ అవసరాలకు అనుగుణంగా, కొలిచే ఫలితాలు వచ్చేలా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా నీటి సంరక్షణ, వర్షాభావ నివారణ పనుల్లో ప్రజలు, రైతులను భాగస్వాములను చేసి అవగాహన కల్పించాలని సర్పంచులకు సూచించారు.

మంచి పనితీరు కనబరిచే గ్రామ పంచాయతీలను గుర్తించి ప్రోత్సహిస్తామని, ఉత్తమంగా పనిచేసే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

సమన్వయంతో సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభల్లో గ్రామాభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించి అవసరమైన తీర్మానాలు చేయాలని తెలిపారు.

ప్రభుత్వ పథకాలు, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టే విధానాలపై సర్పంచులు, పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పించడమే శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఫ్‌ఏలు, టీఏలు, వి.బి.జి. రామ్‌జీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

**విద్యార్థుల్లో సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యం**

**'నా కోసం కాదు.. నీ కోసం' నినాదంతో సేవా కార్యక్రమాలు**

కల్వకుర్తి సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తిలో గురువారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.

జాతీయ సేవా పథకం ఆవిర్భావం, లక్ష్యాలు, సేవా కార్యక్రమాల గురించి జాతీయ సేవా పథకం సమన్వయకర్తలు డాక్టర్ పాపయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు వివరించారు. మహాత్మా గాంధీ



శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న జాతీయ సేవా పథకం ప్రారంభమైందని తెలిపారు.

'నా కోసం కాదు.. నీ కోసం' అనే నినాదంతో ఈ పథకం పనిచేస్తుందని పేర్కొన్నారు.

జాతీయ సేవా పథకం చిహ్నం ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయ రథచక్రమని, ఇది నిరంతర సామాజిక శ్రమకు, కాలచక్రానికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. తరగతి గదులకే పరిమితమైన జ్ఞానాన్ని దాటి విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలోని సమస్యలను అర్థం చేసుకునేలా చేయడమే జాతీయ సేవా పథకం ప్రధాన లక్ష్యమన్నారు.

ప్రతి స్వచ్ఛంద సేవకుడు విద్యా సంవత్సరంలో కనీసం 120 గంటలు సమాజ సేవలో పాల్గొనాలని తెలిపారు. దత్తత తీసుకున్న గ్రామాల్లో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పారిశుద్ధ్యం, మొక్కలు నాటడం, అక్షరాస్యత ప్రచారం, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, విపత్తు నిర్వహణ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, అకడమిక్ సమన్వయకర్త డాక్టర్ రాజు, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్, జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దొడర్నా తండా జగదాంబ మాత, హనుమాన్ ఆలయ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ సీనియర్ బిజెపి నాయకులు భోస్లే మోహన్‌రావు పాటిల్

నిర్మల్, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర ): కుబీర్ మండలం, దొడర్నా తాండ నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ జగదాంబ మాత విగ్రహం, హనుమాన్ ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే జై జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరాల కలశ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు భోస్లే మోహన్‌రావు పాటిల్ హాజరయ్యారు. నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వామిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారు

ఈ సందర్భంగా మోహన్‌రావు పాటిల్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అణిచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం...

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు...

నిర్మల్, సెప్టెంబర్24 (విజన్ ఆంధ్ర ) : కుంటాల మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ గారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై, ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ఒక వర్గానికో, ఒక సమాజానికో పరిమితం కాదని, నిజాం పాలనలో అణిచివేతకు గురైన ప్రజల హక్కుల కోసం ఆమె ధైర్యంగా పోరాడారని అన్నారు. ఆమె జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్య ద్వారానే భవిష్యత్ తరాలు ఉన్నత స్థాయికి ఎదగగలవనే సందేశాన్ని ఆచరణలో చూపించారని ఎమ్మెల్యే అన్నారు. ఆమె ఆశయాలను కేవలం స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడంతో పాటు, హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సభాముఖంగా కోరారు. ఈ అంశాలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బలంగా ప్రస్తావించి, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల



గొంతుకగా తన గళాన్ని వినిపిస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హామీ ఇచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల సీనియర్ నాయకులు, సంఘ సభ్యులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తండ్రిని హత్య చేసిన ఇద్దరు కుమారులు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

## – మక్తల్ సీఐ రామ్ లాల్.

మక్తల్ సెప్టెంబర్ 24 విజన్ ఆంధ్ర మక్తల్ మండలం పోలీసుల వివరాల ప్రకారం.. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రాములు (62)కు కుమారులు కృష్ణ, వెంకట్రాములు ఉన్నారు. కుటుంబ విషయాలపై తండ్రితో కుమారులకు కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు విచారణలో వెల్లడైంది.

ఈ క్రమంలో సెప్టెంబర్ 21న ఉదయం రాములు ఇంట్లో ఉన్న సమయంలో కృష్ణ, వెంకట్రాములు ముందస్తు ప్రణాళికతో కారంపొడి కళ్లలో చల్లి, గొడ్డలి, గుంటక పలుగుతో తలపై దాడి చేయడంతో తీవ్ర గాయాలై మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.



ఈ ఘటనపై మక్తల్ ఎస్ఐ కేసు నమోదు చేయగా, మక్తల్ సీఐ రామ్ లాల్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులుగా గుర్తించిన కృష్ణ, వెంకట్రాములను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రామ్ లాల్ తెలిపారు.

# జంగరాయి గ్రామంలో ఘోర విషాదం

## స్కూల్ బస్ చక్రాల కింద చిన్నారి యూకేజీ విద్యార్థి మృతి

చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర)24: మండలం జంగరాయి గ్రామంలో విషాదం ఘటన చోటు చేసుకుంది స్కూల్ బస్ దిగిన అనంతరం రోడ్ దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బస్ ఢీ కొని చక్రాల కింద పడటం తో యూకేజీ విద్యార్థి ని బొమ్మరబోయిన కీర్తన (7) మృతి చెందింది. శంకరంపేట పోలీసుల కథనం ప్రకారం మండలానికి చెందిన బొమ్మరబోయిన కృష్ణ,లావణ్య దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు చిన్న కూతురు కీర్తన స్థానిక శంకరంపేట లోని సరస్వతి విద్యాలయం లో యూకేజీ చదువుతుంది గురువారం పాఠశాల ముగిసిన అనంతరం రోజు మాదిరిగానే స్కూల్ బస్ లో జంగారాయి గ్రామానికి చేరుకుంది .బస్ తగలడం తో చక్రాల కింద పడిపోయింది ఈ ఘటన లో చిన్నారి తలకు తీవ్ర గాయాలయ్యాయి కుటుంబ సభ్యులు వెంటనే కీర్తన ను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందింది అని వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్న శంకరంపేట ఎా × శివానందం సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు .బస్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ కారణంగా నే ప్రమాదం జరిగిందని చిన్నారి కీర్తన తల్లిదండ్రులు ఆరోపించారు .బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

